అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర -గుర్ల: అంబేద్కర్ ఇండియా మిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులు ఎంపీపీ పొట్నూరు ప్రమీల, పలువురు మహిళా సర్పంచులను ఎంపీపీ పొట్నూరు ప్రమీల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు ప్రభుత్వం ఎన్నో మహిళ కు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి సీతంబాబు, శ్రావణి, ప్రమీల కుమారి జిల్లా కన్వీనర్ కెల్ల భీమారావు, ఆదినారాయణ, నారాయణఅప్పుడు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అలసి..సొలసి..

క్రికెట్ ఆడిన కోళ్ల దంపతులు

విశాలాంధ్ర -జామి: వారిద్దరిపైన అధినేత పెద్ద బాధ్యతను అప్పగించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మద్దతు అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు నియోజక వర్గంలో పూర్తిస్థాయి మెజారిటీ వచ్చేందుకు వారు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలోని మునిగి తేలుతున్న వారికి బుధవారం కాసేపు సేదతీరే అవకాశం కలిగింది. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రామప్రసాద్ స్వగ్రామమైన కాసాయిపేట గ్రామంలోని వేచలపువానిపాలెంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండగ జరుగుతోంది. ఈ సందర్భంగా కోళ్ల దంపతులు ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ కమిటీ అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా కోళ్ల రాంప్రసాద్, లలిత కుమారి దంపతులు కాసేపు స్థానిక యువకులతో కలిసి క్రికెట్ ఆడారు.

నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర -డెంకాడ: రైతులు తమ పంట పొలంలో నవధాన్యాలు వేసి సాగు చెయ్యడం వలన అధిక దిగు బడులు సాధించవచ్చునని డెంకాడ మండల యాంకర్ గురుమూర్తి అన్నారు. మండలంలోని సింగవరం, నాతవలస గ్రామంలలో రైతులకు, మహిళసంఘాల సభ్యులుకు నవధాన్యాలపై అవగాహనా చేసి, నవధా న్యాలు వేయడం వల్ల భూసారం పెరగడం వలన ఎరు వులు ఖర్చులు, పురుగు మందులు ఖర్చులు తగ్గుతా యని, పంటలు దిగిబడులు పెరుగతాయాని, ఖరీఫ్ పంటకు 45 రోజులు ముందు నవధాన్యాలు వెయ్యడం వలన భూమి గుల్ల బడుతుందని, నీటిని బాగా పీల్చుకుంటుందని తెలిపారు. దీనివల్ల భూమిలో సేంద్రియ కార్బణం పెరిగి సూక్ష్మ జీవులు వృద్ధి చెంది సహజ పద్ధతిలో పంటకు పోషకాలు అందిస్తాయి అని అన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో అనధికార అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో ఉన్న అమ్మి గారి కోనేరు గట్టు ఇందిరమ్మ కాలనీ. గెస్ట్ హౌస్ కాలనీ మరియు పట్ట ణంలో ఉన్న కోటి చెరువు. పక్షుల బంధ. బైరి సాగరం. కిచిడి బంద. మొదలగు ప్రభుత్వ చెరువులను. స్థలాలను కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో అనాధికారికంగా ఆక్రమణలు చేసి ఇల్లు నిర్మాణాలు చేపడుతున్నారని సంబంధిత మున్సిపల్ రెవిన్యూ రహదారి భవనాల శాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు లు ఆక్రమణలపై స్పందించి సమగ్ర దర్యాప్తు చేపట్టిచర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో ఇల్లును కోల్పోయిన బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు బాధితుల పక్షాన సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు న్యాయం జరిగేలా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఇందిరమ్మ కాలనీలో కరెంట్ వైర్లు కింద పాకలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేదల ఇళ్లను మున్సిపల్ అధికారులు జెసిబి తో ఏ విధంగా కూల్చివేస్తారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. కూల్చేయడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని బాధితులకు న్యాయం జరిగే వరకు దశల వారి పోరాటాలకు బాధితులతో సిద్ధమవుతామని తెలిపారు. బుధ వారం సిపిఐ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ లో కూల్చివేసిన పునాదులను సిపిఐ పరిశీలించింది. బాధితులకు న్యాయం జరగలేని పక్షంలో బాధితులతో ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న పలువురు బాధితులు పాల్గొన్నారు.

ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

సీపీఐ కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం అధ్యక్షతన పెద్దఎత్తున మహిళలు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సీపీఐ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చారు. మహిళా సమాఖ్య జెండాను మాణిక్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్ది మణిక్యం మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటుకు 108 సంవత్సరాల చరిత్ర ఉందని, ఇప్పటికీ అమెరికాలో మార్చి నెలను.. మహిళల చరిత్ర నెల అంటారని గుర్తు చేశారు. 1908వ సంవత్సరంలో మహిళలు తక్కువ పనిగంటలు, మెరుగైన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15వేల మంది మహిళలతో ప్రదర్శన చేశారన్నారు. మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని, అమెరికాలోని సోషలిస్ట్ పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించిందన్నారు. 1917లో యుద్ధ సమయంలో రష్యా మహిళలు ఆహారం-శాంతి కోసం డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగారని, మా ముందుతరాలకు

చెందిన ఎంతోమంది స్త్రీమూర్తులు పోరాడి సాధించిన ఈ రోజునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పిలవబడుతుందని స్పష్టం చేశారు. ఆకాశంలో సగమైన మహిళల ఆత్మ గౌరవం కోసం ప్రతి ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికత అని, ప్రతి ఒక్కరూ చట్టాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ బీబీ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఆడ, మగ తేడా లేకుండా బిడ్డలను పెంచాలని, ప్రతి కుటుంబంలోను మహిళ గౌరవించబడితే సమాజంలోను గౌరవం పెరుగుతుందని తెలిపారు. స్త్రీ, పురుషులు సమానమనే నినాదాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆదిమూలం పార్వతి, వేమలి లక్ష్మి, ఎస్.విజయ, ఏ ఉమ, పి సత్య, ఎస్ కే బీబీ, పెద్ద ఎత్తున మహిళలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నాయకులు వాడపల్లి గోపి, ఏఐటీయూసీ అనుబంధ మోటారు, కళాసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.

ఓటు అడిగే హక్కు వైసీపీకు లేదు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతను ఓటు అడిగే హక్కు వైసీపీకు లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. సిటూ కార్యాలయంలో బుధ వారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా యువతను వైసీపీ మోసంచేసిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేస్తామని, పిఆర్సీ అమలు చేస్తామని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుచేయకుండా మోసం చేశారన్నారు. హామీలు అమలుచేయకుండా మోసం చేసిన వైసీపీకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. అధికార దుర్వినియోగానికి వైసీపీ పాల్పడుతుం దన్నారు.ఎన్నికల్లో అడ్డగోలుగా గెలిచేందుకు బోగస్ ఓట్లను చేర్చారన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని కోరారు. పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభకు సీపీఎం, సీపీఐ మద్దతు ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థి, కార్మిక సంఘ నహకులు పాల్గొన్నారు.

పట్టభద్ర ఓటర్లకు పోలింగ్ రోజుప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

- ప్రైవేటు ఉద్యోగులకు యాజమాన్యాలు అనుమతివ్వాలి
- కలెక్టర్, ఎన్నికల అధికారి సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ మార్చి 13న జరుగనున్న దృష్ట్యా ఆరోజున తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా గ్రాడ్యుయేట్ ఓటర్లయిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్‌ను ఎన్నికల సంఘం మంజూరు చేసిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.సూర్యకుమారి తెలిపారు. పట్టభద్రుల నియోజక వర్గంలో ఓటు హక్కు వున్న ప్రభుత్వ ఉద్యోగులకే ఇది వర్తిస్తుందన్నారు. అదేవిధంగా శాసనమండలి ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రైవేటు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగులైన ఓటర్లకు ఆరోజు సెలవు ప్రకటించేందుకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం ఎలాంటి అవకాశం లేదని, అందువల్ల ఆయా ప్రయివేటు, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు తమ ఉద్యోగులు ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక అనుమతి ఇవ్వాలని సూచించారు. పోలింగ్ రోజున వారు ఓటు వేసిన అనంతరం కొంత ఆలస్యంగా విధుల్లోకి వచ్చేందుకు అనుమతించడం వంటి వెసులుబాట్లు కల్పించాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు.

మహిళా పోలీసులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి ఆమదాలవలస మండలంలోని ఉంగరాడ మెట్ట వద్ద ఉన్న పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న నలుగురు మహిళా పోలీసులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్సై ఈ. శ్రీనివాసరావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పోలీస్ వ్యవస్థలో మహిళలు పని చేయడం ఆనందంగా ఉందన్నారు.వృత్తిపరంగా సాహసాలతో ఉద్యోగం చేసి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలన్నారు. చేసిన వృత్తికి న్యాయం చేసినట్లయితే ప్రజలు గుర్తిస్తారన్నారు.

మహిళలను అన్నిరంగాల్లో శక్తివంతులను చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : మహిళలను అన్ని రంగాలలో శక్తివంతులను చేయడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో మీడియా సమావేశం లో మాట్లాదారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని పథకాలను మహిళల పేరిటే మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మహిళా సాధికారతకు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి జరుగుతుందన్నారు. మహిళల రక్షణకై దిశాచట్టాన్ని తెచ్చి, ప్రత్యేకంగా జిల్లాకొక దిశా పోలీస్ స్టేషన్లను నెలకొల్పారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసిన చంద్రబాబు మోసం చేశారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైసీపీ జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని అధికంచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మహిళలందరూ ఆనందంగా ఉండా లన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అన్నారు. సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మూకల కస్తూరి, నగర అధ్యక్షుడు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

జీతాలు అడిగితే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరిస్తారా ? : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ఆసుపత్రుల్లో పొట్ట కూటికై ప్రాణాలకు తెగించి పనులు చేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటి కార్మికుల పట్ల మెడికల్ సూపరింటెండెంట్ చాలా నిర్లక్ష్యవైఖరితో ఉన్నారని, జీవో ప్రకారం పెంచిన జీతాలు చెల్లించాలని అడిగితే ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరిం పులకు పాల్పడుతున్నారని, అదే జరిగితే ఉద్యోగాలు తొలగించే అధికారి ఇంటి ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరించారు. యూనియన్ పిలుపు మేరకు జిల్లాలో అన్ని హాస్పిటల్లో 2 గంటల పాటు పనులు నిలుపుదల చేసే కార్యక్రమంలో భాగంగా విజయనగరం ఘోషా ఆసుపత్రి వద్ద 2 గంటల సమయం పనులు నిలుపుదల చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తుంటే కాంట్రాక్టర్లు, జిల్లా వైద్యాధికారులు కనీసం స్పందించకుండా మొండివైఖరితో ఉంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన జీతాలు అడిగితే ఉద్యోగాలు తీసేస్తామని బెదిరింపులకి పాల్పడటం దుర్మార్గ మన్నారు. ఉద్యోగాలు ఎవరైతే తీసేస్తారో వారి ఇంటి ముందే తానే స్వయంగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ రికగ్నైజింగ్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్) అంటే సెల్ ఫోన్ల ద్వారా హాజరు విధానాన్ని బలవంతంగా అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2021లో శానిటేషన్ వర్కర్స్ కి 16000, సెక్యూరిటి గార్డులకి 11,912 వేతనం ఇవ్వాలని జీఓలు విడుదల చేస్తే వాటిని పట్టించుకోకుండా కొత్తగా వచ్చిన ఎఫ్.ఆర్.ఎస్ ను బలవంతంగా అమలు చేయడానికి కార్మికుల పై ఒత్తిడి చేస్తారని మండిపడ్డారు. ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా ఫోటోలు తీసుకోకపోతే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని మీ బెదిరింపులకి భయపడేది లేదని, సమస్యలు పరిష్కారం చేయండి అని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడం చూస్తూ ఉంటే కాంట్రాక్టర్లుతో సూపర్డెంట్ లాలూచీపడ్డారామే అనుమానం వస్తుందన్నారు. అయ్యా సూపర్డెంట్ గారు మీకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జీవోలు ప్రకారంగా పెరిగిన జీతాలు ఇప్పించండి అని పీఎఫ్ లో జరుగుతున్న సరి చేయండి ఈఎస్ఐ కార్డులు మంజూరు చేయండి అంతేగాని కొత్తగా వచ్చిన ఎఫ్ ఆర్ ఎస్ ని బలవంతంగా అమలు చేసి వర్కర్స్ ని రోడ్డున పడేయవొద్దని అన్నారు. సమస్యలు పరిష్కరం అయ్యేవరకు మా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఘోషా శానిటేషన్, సెక్యూరిటి, పెస్ట్ కంట్రోల్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

మంచు దెబ్బకు నేలరాలుతున్న మామిడి పూత

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మామిడి,జీడి పంటలు అరకొరగా కనిపిస్తున్నాయి. పింజకట్టే సమయం లో మంచు దట్టంగా పడటం వల్ల పూత లోనే పింజూ మాడి పోయి రాలిపోతుందని మామిడి రైతన్నలు విలేకర్లతో వాపోతున్నారు. సకాలం లో పలు మార్లు మందు ట్యాంకర్లు పెట్టి పిచికారి చేసిన ఫలితం లేకుండా పోతుంది అని ,పురుగు పోటుకు పీంజు కింద బాగాన పురుగు పోటు వచ్చి పింజులు కూడా రాలిపోవడంతో రైతన్నలు ఆవేదన చెందుతున్నారు అని మామిడి పంట సాగుచేసిన రైతన్నలు అంటున్నారు. రాను రాను మామిడి పంటలు ఆశించి కొనుగోలు చేసిన రైతులు అప్పులు ఊబిలోకి కూరుకుపోతున్నాం అని, సొంత తోటలు ఉంటే తప్ప రైతు దగ్గర మామిడి పంట కోసం తిరిగి అమ్ముకునేందుకు ముందుగానే కొనుగోలు చేసుకునే రైతులకు అప్పులు తిప్పలు తప్పవని రైతులు ఆవేదన చెందుతున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషిచేయాలి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ

విశాలాంధ్ర -పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరుపున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ప్రతిపాదించిన సీతంరాజు సుధాకర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని,దానికోసం ప్రతీఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ పిలుపు నిచ్చారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లాకేంద్రంలో పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, నాయకులు, 15 పోలింగ్ కేంద్రాల పిఓసి లు, గ్రాడ్యుయేట్ ఓటర్లతో కలిసి జరిగిన సమావేశంలో మంత్రి దిశానిర్దేశనం చేశారు. ముందుగా మన ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి శాసన మండలి ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించి రానున్న ఎన్నికలకు సూచికగా నిలపాలనితెలిపారు. సమావేశంలో జిల్లాపార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు గారు, స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభా హైమావతి, కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్,టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, బిసి కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టరు రంగుముద్రి రమాదేవి, జిల్లావ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, రీజనల్ యూత్ అధ్యక్షులు అవనాపు విక్రమ్, రెండు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు మండలాల, పట్టణపార్టీఅధ్యక్షులు,పిఓసి లు, గ్రాడ్యుయేట్ ఓటర్లు, వైసీపీ సీనియర్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంరోజు మహిళా ఎమ్మెల్యేకు భంగపాటు!

మాజీఉపముఖ్యమంత్రి ,కురుపాం ఎమ్మెల్యే, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు భార్యయిన పాముల. పుష్పశ్రీవాణి సమావేశానికి హాజరైనప్పటికీ సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ఆమె ఫోటో లేకపోవడంతో అలిగి అర్థాంతరంగా వెళ్లిపోయినట్లు ఆమెఅనుచరులు చెబుతున్నారు. ఆమె మంత్రిబొత్స సత్యనారాయణవచ్చాక ఆయనకు స్వాగతం పలికి అక్కడనుండి వెంటనే ఒక్కరే కారుఎక్కి వెళ్లిపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

పట్టభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలి

విశాలాంధ్ర- సీతానగరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సవరపు జయమని భర్త, రిటైర్డ్ టీచర్, వైసీపీ నాయకుడు సవరపు రామారావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన పెదబోగిలి మేజర్ పంచాయతీలోని పట్టభద్రుల ఓటర్ల ఇళ్లకు వెళ్లి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచనచేసి సీఎం వైఎస్ జగన్ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ అధిష్టానం సూచనలు మేరకు అన్ని గ్రామాలలో ఓటర్లను కలుస్తూ ఓటువేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు మాజీ ఎంపిటిసి మాధవ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

విశాలాంధ్ర -కురుపాం: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ.చిరంజీవి కి మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ తెలుగు దేశం నాయకులు జివి రమణమూర్తి ,రామకృష్ణ ,గోవిందా ల ఆద్వర్యంలో బుధవారం సాయంత్రం శోభలతా దేవి కోలనీ ,ప్రదీప్ నగర్, వైరిచర్ల కోలనీ లలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలు ,బ్యాలెట్ నమూనా లు పంపిణీ చేశారు.

ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకులు కీలకం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు

విశాలాంధ్ర-పార్వతీపురం: శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా మైక్రో అబ్జర్వర్లు(సూక్ష్మ పరిశీలకులు) కీలకంగా విధులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు తుది విడత శిక్షణాతరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియ సక్రమంగాజరిగేలా నిశితంగా పరిశీలించాలన్నారు. పట్టభద్రులు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకొనేలా మహిళలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకుప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల డైరీలోని నిబంధనలు పాటించాలని, చెక్ లిస్టు ప్రకారం సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగుకేంద్రాల వద్ద ఏమైనాఇబ్బందులు తలెత్తితే ప్రిసైడింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. 13న పోలింగుకు ముందు పారదర్శకతకు ఖాళీ బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్ సమక్షంలో చూపించి పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఓటుహక్కు వినియోగించుకునే పట్టభద్రులకు 12రకాల గుర్తింపు కార్డులను ఎన్నికల కమిషన్ అనుమతించిందని, గుర్తింపుకార్డు తప్పనిసరని స్పష్టం చేశారు. అనంతరం ఎన్నికలప్రక్రియ ముగిసేవరకు పగడ్బందిగా నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణను అందించారు. మైక్రో అబ్జెర్వర్లకున్న అనుమానాలను నివృత్తి చేశారు.

ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఏపి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్

విశాలాంధ్ర-బెలగాం: ఎపి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా స్థానిక కొత్తవలసలో గవర అనిత భవాని, గొల్లు పద్మావతిల ఆహ్వానం మేరకు సుమారుగా 50 మంది మహిళలతో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని బుధవారం పరిశీలించి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ, హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలు ముందజలో ఉండి విశేష ప్రతిభ కనుబరుస్తున్నారని, నేటి సమాజంలో పురుషులు కంటే మహిళలు ఆర్థిక రంగాలలో ఎక్కువ ప్రతిభ చూపించడం జరుగుతుందన్నారు అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా ఎక్కువ శాతం మహిళలు పేరిటనే ఇళ్ళు ఇవ్వడం జరుగుతుందని ఎపి టిడ్కో ద్వారా సుమారుగా 10 లక్షలు విలువైన ఆస్తిని రిజిస్ట్రేషన్ ఫీజు లేకుడా ఉచితంగా వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందని, భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా ఇళ్ళ నిర్మాణం ఆంధ్రప్రదేశ్ లో జరుగుతుందని అన్నారు. భవిష్యత్ లో ఎటువంటి సహాయం కావాల్సినా సమస్యను పరిష్కరించి తగు సహాయ సహకారాలు అందిస్తానని వారికి సోదరుడిగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, స్థానిక మహిళలు, శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేసులు సతర్వమే పరిష్కరించాలి : విశాఖ డిఐజి హరికృష్ణ

విశాలాంధ్ర-భామిని/పార్వతీపురం: పోలీస్‌స్టేషన్లో పెండింగ్ కేసులను సతర్వమే పరి ష్కరించాలని విశాఖ పట్టణం డిఐజి ఎస్ హరికృష్ణ సూచించారు. బుధవారం పార్వతీపురం మన్యంజిల్లాలోని భామిని మండలంలోని బత్తిలి పోలీస్ స్టేషన్ కు వార్షిక తనిఖీనిమిత్తం విచ్చే శారు. ఈసందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్లో రికార్డులను, నమోదైన కేసులను పరి శీలించారు. కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.నిర్మాణం పూర్తయిన నూతన భవనాలు ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఏ.ఎస్పి దిలిఫ్ కుమార్, డి ఎస్పీ సుభాష్,సర్కిల్ ఇన్స్పెక్టర్ మురలీదర్, ఎస్పి సిఐ శ్రీనివాసరావుఎస్ ఐ అమ్మనరావు , పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు. పోలిస్ స్టేషన్ కు తనిఖీ నిమిత్తం విచ్చేసిన డిఐజి హరికృష్ణకు గార్డు ఆఫ్ హానర్ ఇచ్చి స్వాగతం పలికారు. వీరఘట్టం, సీతానగరం పోలిస్ స్టేషన్లు కూడా తనిఖీలు చేయాల్సి ఉన్నప్పటికీ చివరి నిమిషంలో వాటి తనిఖీలను రద్దు చేసినట్లు జిల్లా పోలీస్ వర్గాలు తెలిపారు.

ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు.



విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో అయ్యప్ప జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అయ్యప్ప పూజలు ఘనంగా జరిపి, సాయంత్రం తిరువీధుల్లో అయ్యప్ప దేవుడిని ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప జన్మదిన వేడుకలు జరగడం ఆనవాయితీగా చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వేమకోటి సాయి కృష్ణ శర్మ, ప్రకాశం మాస్టారు, ఉమామహేశ్వరరావు, చుక్కల సూర్యనారాయణ, త్రినాథరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీల సాధికారత సాధనే కీలకం: ఐసీడీఎస్ పీడీ

విశాలాంధ్ర-పార్వతీపురం: స్త్రీలు సాధికారత సాధించినప్పుడే ప్రస్తుతం వున్న అనేకసమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ సాధికార అధికారి కె. విజయగౌరి అన్నారు. బుధవారంనాడు జిల్లా కేంద్రంలో స్నేహకళాసాహితి, జనవిజ్ఞాన వేదికల సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.ఇంకా మహిళల పట్ల వివక్షత కొనసాగుతుందన్నారు. స్నేహకళా సాహితి వ్యవస్థాపకులు, ప్రముఖ కథా రచయిత గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా వున్నమహిళలు మరింత స్వేఛ్ఛా సమానతలు సాధించే సమాజం కోసం ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళలు స్వేచ్ఛా జీవితాన్ని సాధించినప్పుడే వారికి సముచిత స్థానం దక్కినట్లని చెప్పారు.ఈ సమావేశానికి వలిరెడ్డి ప్రమీల అధ్యక్షత వహించగా సమావేశంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న గంగాడ సత్యవతి, గంద్రేటి అసిరమ్మలను ఘనంగా సన్మానించారు. సమావేశంలో రచయితలు మల్లిపురం జగదీశ్, ఫరూక్, పక్కి రవీంద్రనాథ్, చందనపల్లి గోపాలరావు, సిరికి స్వామినాయుడు, పల్ల రోహిణికుమార్, అర్. వాసుదేవరావు, పారినాయుడు,ఎన్.గౌతమి,జె.శ్రీదేవి తదితరులు పాల్గొని ప్రసంగించగా పలువురు సామాజిక స్పృహ వ్యక్తులు, మహిళలు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన తప్పనిసరి



విశాలాంధ్ర-కురుపాం: మహిళలందరకీ మహిళా చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని కురుపాం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ మద్ది రోహిణీరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక కోర్టు వద్ద మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు ప్రతి ఒక్క మహిళకు చట్టల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది బరాటం చంద్రమౌళి, పారా లీగల్ వాలంటీరులు ఎ . కోటేస్వరరావు, బి. గోవిందరావు, ఎంపీటీసీ సోమయాజులు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు ,మహిళలు పాల్గొన్నారు.

రానున్న రోజుల్లో మహిళలు సమాజ నిర్మాణంలో భాగస్తులు కావాలి : ఎమ్మెల్యే అలజంగి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం : నేడు మార్చి 8వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో గల పురపాలక సంఘంలో సౌందర్య నారాయణ మూర్తి నగర్ కాలనీలో వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్టీ పరిశీలకులు శోభా హైమావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అంతా కలిసి ఎమ్మెల్యే గారికి ఘనంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పురపాలక సంఘం చైర్ పర్సన్ బోను గౌరీశ్వరితో పాటు వలువురు మహిళా ప్రజాప్రతినిధులు, మహిళలు కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు సమానంగా పురుషులతోపాటు హక్కులను పొందటమే కాకుండా అన్ని రంగాలలో కూడా మహిళలు దూసుకుపోతున్నారని ముస్ముందు కూడా మహిళలు అంతా అన్ని రంగాలలో మరింత రాణించి సమాజ నిర్మాణంలో భాగస్వాములం కావాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8 న జరుపుకోవడం చాలా సంతోదాయకమని ముఖ్యంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడం కోసం విస్తృతంగా మహిళా దినోత్సవం నిర్వహించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. లింగ సమానత్వం, పునరుత్పత్తి హక్కులు, మహిళలపై హింస, మహిళలకు సమాన హక్కులు మొదలైన ముఖ్యమైన సమ స్యలపై ఎక్కువగా పోరాడిన ఫలితంగా సాధించుకున్న విజ యానికి సుచికనే మహిళా దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకురాలు శోభా హైమావతి మాట్లాడుతూ అందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు 21వ శతాబ్దంలో పురుషులతో సమానంగా రాణిస్తూ అన్ని రంగాలలో కూడా తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారని మనలాంటి మహిళలు ఎంతో మంది ఆనాటి గొప్ప మహిళలు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారని, ముస్ముందు కూడా మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు మన ప్రభుత్వం సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మనకు అన్ని రంగాలలో 50% రిజర్వేషన్స్ కల్పించడం జరుగుతుందని మన ప్రభుత్వంలో అన్ని పథకాలు కూడా మహిళల పేరు మీదే అందిస్తూ కుటుంభానికి మన విలువ ఏమిటన్నది ఇప్పటికే తెలియచేయడం జరిగిందని తెలిపారు. ఈ సమాజానికి తమ వంతు సాయంగా అభివృద్ధిలో తోడ్పాటున అందించే విధంగా మహిళలు అందరినీ కూడా ప్రోత్సహిస్తూ మహిళా పక్షపాత ప్రభుత్వంగా మన ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, మండల జడ్పిటిసి సభ్యురాలు బలగ రేవతమ్మ, ఎంపిపి మజ్జి శోభారాణి, ఎఎంసి చైర్ పర్సన్ మరడాన భాగ్యశ్రీ, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, మహిళా కౌన్సిలర్లు, పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళా నేతలకు ఎమ్మెల్యే కడుబండి సన్మానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విద్య, వైద్యం, రక్షణ, రైల్వే, ఐటీ, ఇంజినీరింగ్ ఉద్యోగాలు, రాజకీయాలు ఇలా అన్ని రంగాల్లోను మహిళలు రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోట సుబ్బరామిరెడ్డి కల్యాణ మంటపంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన వైఎస్సార్సీపీ మహిళా నేతలు సీహెచ్. పద్మావతి, కోసూరు భారతి, ఎర్రమ్మ, కోటాన ఈశ్వరిలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి దుస్సాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు సముచితమైన గౌరవం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇస్తోందని, పార్టీ పదవులతో పాటు పలువురికి మంత్రులు, కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లుగా కూడా అవకాశం కల్పించి ప్రోత్సాహం అందిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, వేపాడ ఎంపీపీ డి.సత్యవంతుడు, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర డైరెక్టర్లు వాకాడ రాంబాబు, సీహెచ్. పద్మావతి, నాయకులు మెరపల సత్యనారాయణ, మోపాడ కుమార్, పొలమరశెట్టి రామకృష్ణ, మజ్జి శేఖర్, పాల రాము, కె.జయశంకర్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహిళా న్యాయమూర్తులకు రోటరీ క్లబ్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

బొబ్బిలి: స్థానిక న్యాయస్థానంలో న్యాయమూర్తులుగా పని చేస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.నరోజినమ్మ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌమ్యా జోష్నాలకు మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ రోటరీ సంస్థ బొబ్బిలి రోటరీ అధ్యక్షులు జె సి రాజు, కోశాధికారి ఎస్.శీనివాసన్, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్ గెంబలి శ్రీనివాసరావు, కమ్యూనిటీ చైర్ జి శంకర రావు కార్యనిర్వాహక కార్యదర్శి కె రామకృష్ణ లు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ ఉన్నతమైన స్థానాల్లో ఉన్న విద్యావంతులైన మహిళలు మహిళా సమస్యలపై అవగాహన కలిగి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. మహిళా న్యాయమూర్తులుగా మహిళలపై జరుగుతున్న హింస, లైంగిక దాడులు, అసమానతలు,గృహ హింస లపై అవగాహన పెంపొందించాలని సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు సత్వరన్యాయం అందించేలా చూడాలని కోరారు. అలాగే రోటరీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించటానికి అవకాశం కల్పించాలనిఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు కోరారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నరోజినమ్మ మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై న్యాయ అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నామని మహిళలుగా మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కుటుంబ ప్రగతి సాధించాలంటే మహిళలే కీలకం



పాచిపెంట : మానవాళిలో సగభాగం మహిళలు పాత్ర కీలకమని కుటుంబం ప్రగతి సాధించాలంటే మహిళలే మూల కారణమని సాలురు రూరల్ సీఐ ధనుంజయ రావు అన్నారు. మండలంలో గల పనుకువలసి గిరిజన గ్రామంలో స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగరాద ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా రాలి నిర్వహించి మహిళా దినోత్సవం వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాలురు రూరల్ సీఐ ధనంజయరావు మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మహిళల ఉద్దేశించి మాట్లాడారు. కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మహిళలు పాత్ర కీలకమని ఆయన అన్నారు. మహిళాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశాెట్టిందని అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా దిశా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసి మహిళలకు మరింత రక్షణ తోడ్పాటు అందించామని అన్నారు పోలీస్ స్టేషన్ లో 24 గంటలు అందుబాటులో ఉండి తమ పరిధిలో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో 18 ఏళ్ల నిండకముందే వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని ఆయన అన్నారు స్ఫూర్తి మహిళ మండల అధ్యక్షురాలు బలగరాదు మాట్లాడుతూ మహిళలకు ఏ కష్టం వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండే తమ కష్టాలను తీర్చేందుకు పై అధికారులు దృష్టికి తీసుకు వళ్తానని ఆమె అన్నారు ఇప్పటికే పలు గిరిజన గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మంచాల పారమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు సాలువలు కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

సమాజంలో ప్రథమ స్థానం మహిళలదే...

విజయనగరంటౌన్ : సమాజంలో ప్రథమ స్థానం మహిళలదేనని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిని,శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్‌రావు అన్నారు. నగరంలోని సంత పేట,గవర వీధిలోని శ్రీ గౌరీ సేవా సంఘ కార్యాలయంలో అంతర్ జాతీయ మహిళా దినోత్సవ వేడుకులను శ్రీ గౌరీ మహి ళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘం అధ్యక్షురాలు కనిశెట్టి అమ్మాని అధ్యక్షతన జరిగిన ఈ వేడుకులకు శ్రీ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిని ముఖ్య అతిధిలు గా హాజరై ప్రసంగించారు. రాజకీయ రంగంలో దేశానికీ ప్రథమ పౌరులుగా, రాష్ట్రపతిగా నేడు ముర్ము ద్రౌపది ఎటువంటి సౌకర్యాలు లేని గిరిజన ప్రాంతం నుండి తన స్వయం కృషితో రాష్ట్రపతి కాగలిగారని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న మహిళలు అనుకుంటే సాధ్యం కానిదేది లేదని చెప్పారు. సేవా రంగంలో మదర్ తెరీసాను అదర్సంగా తీసుకొని విజయనగరంలోని కొత్త గవర వీధి రామ మందిరం వద్ద మరియు శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుడ్ బ్యాంకులో ఉచితంగా సేవలు అందిస్తున్న మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానాలు చేసిన శ్రీ గౌరీ మహిళా సేవాసంఘాన్ని కాండ్రేగుల శేఖర్ అభినందించారు. సంఘం ఆధ్వర్యంలో ప్రతి రోజు చేపట్టే ఉచిత అన్నదానంలో సహకారం అందిస్తున్న 15మంది మహిళలను ఘనంగా రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఆడారి రుక్మిని, సంఘ అధ్యక్షులు కనిశెట్టి అమ్మాని, సెక్రటరీ పొలమరట్టి రూప,కోశాధికారి మళ్ళ పూజ, సీనియర్ సభ్యులు మళ్ళ వరలక్ష్మి,మళ్ళ గాయత్రీ,మళ్ళ సుగుణ, భీమశెట్టి కళావతి, మొల్లేటి లావణ్య తదితరుల చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ గౌరీ సేవా సంఘం సెక్రెటరీ కనిశెట్టి సుధాకర్,కోసాధికారి మొల్లేటి చిన్నా రావు నాయుడు, ఉపాధ్యక్షులు కాండ్రేగుల ఉదయ్, యోగా గురువు మళ్ళ కాశి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారితే జనసేన లక్ష్యం: గురాన

సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో మహిళలు స్వావలంబన సాధించేలా జనసేన పార్టీ కృషి చేస్తుందని జనసేన పార్టీ నాయ కులు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జీఎస్ఆర్ హొటల్ లో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు..ఈ సందర్భంగా న్యాయవాది స్వర్ణ, వైద్యరాలు కాంచన, ఉపాధ్యాయురాలు పెనుమత్స జయ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ మహిళల యొక్క

గొప్పతనాన్ని తెలియజేసేలా, మహిళా సాధికారతకు పట్టం కట్టేలా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటు న్నామన్నారు. మహిళ అంటే చిన్నచూపు తగదని, సమాజ నిర్మాణం లో మహిళలదే కీలక పాత్ర అన్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ వేడుకల భావం (థీం) జెండర్ సమానత్వమని, ఈ ఉద్దేశ్యాన్ని అందరూ పాటించాలని, ప్రతి ఇంటి లో మహిళను పురుషులతో సమనగా చూడాలని అన్నారు. ఆడ, మగ పిల్లల్ని తేడాలు లేకుండా పెంచాలన్నారు. సమాన అవకాశాలను, విద్యనూ, నైపుణ్యాన్ని ఆడ పిల్లలకు ఇచ్చినప్పుడే ఈ థీం ను సాధించగలమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణ (బాలు) ,ఎంటి రాజేష్,ఎమ్. పవన్ కుమార్,కోలగట్ల తేజ,కంది సురేష్, బి.సంతోషి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధకారతకు ఉద్యమిద్దాం : మహిళా దినోత్సవ ర్యాలీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు విజయనగరం జిల్లా కేంద్రంలో ఐద్వా, సీఐటీయూ, శ్రామిక మహిళా, ఎస్ ఎఫ్ ఐగర్ల్స్ కమిటి, జె వి వి సమతా అదర్యం లొ కోట నుండి మహిళా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. మహిళా సాధకారతకు మరో ఉద్యమం చేపట్టాలని అందుకు భవిష్యత్ లో పోరాటాలు నిర్వహించాలని. ఐద్వా జిల్లా కార్యదర్శి పి. రమణమ్మ పిలుపునిచ్చారు. మహిళలపై హత్యలు, అత్యాచారాలు కి వ్యతిరేకంగా అన్ని సంఘాలు ఐక్యమై పోరాడాలన్నారు. శ్రామిక మహిళలు కి కనీస వేతనం, పని భద్రత, కల్పించాలని, శ్రామిక మహిళా నాయకురాలు సుదారాని అన్నారు. మహిళల్లో మూఢ నమ్మకాలు, మూఢవిశ్వాసాలు పాలద్రోలెందుకు, మహిళలపై జరిగే దాడులు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని జెవివి సమతా జిల్లా కన్వీనర్ నిర్మలా పిలుపు నిచ్చారు. విద్యార్థినులు కి అవగాహణ కల్పించి, విద్యాసంస్థలలో ఆత్మహత్యలు ఆపేందుకు కృషచేస్తామని ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ సౌమ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు, వి. లక్ష్మి. జి. పుణ్యవతి, బి. ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకుల భువన తది తరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్" ఆధ్వర్యంలో... హోలీ వేడుకలు

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, హోలీ పండుగ సందర్భంగా బుధవారం స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న క్లబ్ నడక మైదానంలో క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి. హెచ్.రమణ) మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు మహిళలను ఘనంగా దుస్సాలువాలతో, పండ్లు,చీరలు పెట్టీ సత్కరించారు. హోలీ పండుగ కూడా కావటంతో సభ్యులంతా హెూలీ విశిష్టతను చెప్పుకొని రంగులు పూసుకొని వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సి. హెచ్. రమణ మాట్లాడుతూ ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని,మహిళలు ప్రతీ ఇంట్లో వెలుగులు నింపడమే కాకుండా అన్ని రంగాల్లో రాణించి ప్రపంచానికి వెలుగునిస్తున్నారని మహిళల గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా డిస్ట్రిక్ట్ -102 మాజీ గవర్నర్ ఎడ్ల గణేష్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ దుస్సాలువాలుతో అధ్యక్షుడు రమణను,కార్యదర్శి కోట్ల సత్యనారాయణ ను, కోశాధికారి జి.గోవిందరావు ను సత్కరించారు. అనంతరం క్లబ్ సీనియర్ సభ్యులు కర్రోతు ఈశ్వర ప్రసాదరావు (బుజ్జి) పుట్టినరోజు సందర్భంగా క్లబ్ ఆనవాయితీ ప్రకారం క్లబ్ సభ్యులంతా ఆయనను అభినందించి,ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు,డిస్ట్రిక్ట్- 102 డిప్యూటీ గవర్నర్ పతివాడ నారాయణ రావు మాస్టారు,క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు మరియు భారీ సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా...

అంతర్జాతీయం మహిళా దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్, మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ సంయుక్తంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో, ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో జరుపుకోవడం జరిగింది. & రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి స్కూల్ తల్లిదండ్రులు, సేవాసంఘం సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్. గోల్డ్ డోనర్. పిన్నింటి కళావతి మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఎంతో ఉన్నత స్థితికి ఎదుగుతున్నారని, దానికి సమాంతరంగా సేవాకార్యక్రమాల్లో కూడా పాల్గొంట ఎన్నారని కొనియాడారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో సమానంగా ఎదుగుతున్నందుకు గర్వంగా ఉందన్నారు. కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి త్యాడ వసంత లక్ష్మిని ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు శ్రీనివాస్, శేఖర్, ఉదయ్, సుజాత, శ్రావణి పాల్గొన్నారు.

పీహెచ్సీలో ఘనంగా మహిళా దినోత్సవం

జామి: మండల కేంద్రమైన జామిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జీవితకాల సభ్యుడు కే .మురళీధర్ ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్యాధికారిని డా. ఎస్. భాగ్యరేఖను ఘనంగా సత్కరించారు. అలాగే విశాఖకి చెందిన హెచ్ సి జి ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ ఇందిరాకు సన్మానం చేశారు. అనంతరం మహిళలు నేటి సమాజంలో ఎదుగుతున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు

శృంగవరపుకోట : ఎస్. కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.కేశవరావు, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారత, స్వావలంబనకి అనువైన వాతావరణం కల్పించాలన్నారు. కళాశాల ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ సి.వి.యస్. రవీంద్రనాథ్ మాట్లాడుతూ మహిళల వికాసమే సమాజ అభివృద్ధికి హేతువని, మహిళలకు అన్ని విధాల గౌరవం, స్వేచ్ఛ ఇవ్వడమే నిజమైన మహిళా దినోత్సవ ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెక్ కోఆర్డినేటర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలకు అవకాశాల కల్పనలోనూ, అంశాల ఎంపికలోనూ స్వేచ్ఛ, సహకార వాతావరణం ఉండాలన్నారు. అది చదువైనా, ఉద్యోగమైనా స్వావలంబన దిశగా మహిళ అడుగు సాగేందుకు అనువైన వాతావరణాన్ని కుటుంబం, సమాజం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వాసుదేవరావు, వలీఖాన్, ఈరన్న, భాస్కర్ రావు, శ్రీనివాస రావు గార్లు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను, సిబ్బందిని కళాశాల అధ్యాపకులు సన్మానించారు.

మహిళా పోలీస్ సిబ్బంది సత్కారాలు

చీపురుపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం చీపురుపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న 13 మంది మహిళా పోలీస్ సిబ్బంది కి, మహిళా అధికారి గుర్ల యస్.ఐ శిరీషకి అదేవిధంగా ఇరువురు మహిళా వితంతువులకు చీపురుపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద చీపురుపల్లి సిఐ సమక్షంలో గరివిడి యస్.ఐతో కలిసి అందరికీ గౌరవంగా సత్కరించారు.

లెండిలో మహిళా దినోత్సవ ఉత్సవాలు

డెంకాడ : విజయనగరం జిల్లా జొన్నాడ వద్ద గల లెండి ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలు సామాజిక, వాణిజ్య, సంస్కృతీ రాజకీయ పురోగతిని ప్రతిబింబించే విధంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ఫెమినా వింగ్ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ & కరెస్పాండంట్ కె. శివ రామ కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్. వి.వి.రామారెడ్డి పాల్గొని విద్యార్థినులకు మరియు మహిళా అధ్యాపకురాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. టి. హరి బాబు, డా వి పరాంకుశం, డీన్ ప్లేసెమెంట్ జి. ప్రకాష్ బాబు, ఫెమినా వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కె . జానకి, విభాగాధిపతులు డా ఎం రాజన్ బాబు, డా సుబ్బరామయ్య, డా సతీష్ పుజారి, డా రాజేంద్ర, డా పి. డి శైలజ, డా. రామ రావు, సతీష్ , అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాలలో రాణించాలి

నెల్లిమర్ల: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సాధికారత సాధించాలని ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లిమర్ల మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందిని సత్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని, అన్నిరంగాలలో అవకాశాలు ఎక్కువగా కల్పించాలని కోరారు. . మహిళా సాధికారత దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు. మహిళల భద్రతకు అందరూ భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కేజీబీవి ప్రిన్సిపల్ ఉమ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ ఆధ్వర్యంలో ...

బొబ్బిలి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ నందు పనిచేస్తున్న మహిళా సిబ్బంది బి. మాధవి దేవి-హెడ్ కానిస్టేబుల్, వై. సరస్వతి- కానిస్టేబుల్, కె. కళ్యాణి-కానిస్టేబుల్ లను స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సి.ఐ. జై భీమ్ మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా విధులను నిర్వర్తిస్తూ ఎంతో అంకితభావంతో పని చేశారని అన్నారు. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను తోటి సిబ్బంది గౌరవిస్తూ ఉండడం మంచి సంస్కృతి అని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.ఈ.బి. ఎస్ఐ చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి వైసీపీ అత్యున్నత ప్రాధాన్యత

ఒకరు స్టేట్ ఎస్సీ కమిషన్ మెంబర్ మాజీ ఎమ్మెల్యే, మరొకరు స్టేట్ దాసరి కార్పొరేషన్ చైర్ పర్సన్ మీరు ఇరువురికి ఇదే మా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినపుడే వ్యవస్థ అభివృద్ధి చెందినట్లని, అటువంటి మహిళల అభ్యున్నతికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అధిక ప్రాముఖ్యతనిస్తూ ఎల్ల పుడూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే సవరపు. జయమణి, రాష్ట్ర దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ రంగుముద్రి రమాదేవిలు తెలిపారు.బుదవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిద్దరూ విశాలాంధ్రతో ముచ్చ టించారు. ముందుగా నియోజక, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉండే మహిళా ప్రజా ప్రతినిదులకు,అధికారులకు, ఉద్యోగులకు, నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మహిళల అభ్యున్నతికి కృషిచేస్తున్న జగన్ వారికి ఆర్థిక,సామాజిక, రాజకీయ తదితర రంగాల్లో కీలక పాత్ర అందజేసారని తెలిపారు. ఎక్కడైతే స్త్రీకి సముచితమైన స్థానం ఉంటుందో అక్కడ మంచి జరుగుతుందన్న సూక్తిని ముఖ్య మంత్రిగా జగన్ అమలు చేసి ప్రభుత్వంలో కీలకమైన మంత్రి పదవులు మహిళా మణులకు ఇవ్వడమేగాక అన్ని పదవుల్లో కీలకస్థానం కలిపించారని కొనియాడారు. మహిళల రక్షణకు దిశవంటి చట్టాలను అమలుచేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. మహిళలకి అన్యాయం జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్న ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రానున్న 2024ఎన్నికలో వైఎస్సార్సీపీ విజయం తథ్యమని వారు తెలిపారు.

శ్రీ క్షేత్రం లో ఆదిలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహాలక్ష్మి జయంతి సందర్భంగా బుధవారం ఉదయం ఆదిలక్ష్మి అమ్మ వారికి పంచామృత అభిషేకాలు అర్చన ప్రత్యేక పూజలు గమనించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చ కులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మహిళ ఆచూకీ లభ్యం

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం గొర్లిసీతారాంపురం పంచాయతీ అప్పయ్య చెరువులో 50 సంవత్సరాల వయస్సు గల మహిళ నీటిలో పడిన సంఘటనపై గ్రామ రెవెన్యూ అధికారి కడప గౌరీ శంకర్ బొబ్బిలి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం మేరకు సీఐ నాగేశ్వరరావు సిబ్బందితో వెళ్లి మృతి చెందిన మహిళా మృతదేహాన్ని పరిశీలించి గుర్తు తెలియని మహిళగా పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మహిళ ఆచూకీ తెలియజేయాలని బొబ్బిలి పోలీసులు తెలియజేసిన సంఘటన పాఠకులకు విధితమే. బుధవారం మృతురాలు బంధువులు బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఎస్సై సత్యనారాయణకు మృతిరాలు వివరాలు తెలియజేశారు.మృతిరాలు బాడంగి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన బెహరా సుబ్బలక్ష్మి (56) గా తెలిపారు.భర్త గతంలో చనిపోయారని తన అక్క వద్ద ఒంటరిగా ఉంటుందని తెలిపారు. పోలీసులు పోస్టుమార్టం అనంతరం అనుమానస్పతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అయ్యప్ప పీఠం సభ్యుల ఆధ్వర్యం లో భారీ అన్నదానం

విశాలాంధ్ర-డెంకాడ: అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా డెంకాడ గ్రామంలోని అయ్యప్పస్వామి పీఠం వద్ద అయ్యప్ప పీఠం సభ్యుల ఆధ్వర్యం లో భారీ అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా డెంకాడ గ్రామము చుట్టుపక్కల గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

22 గ్రామ పంచాయతీలలో హోలీ పండుగ వేడుకలు

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలంలోని 22 గ్రామపంచాయతీలలో బుధవారము హెూలీ పండుగ వేడుకలను యువత యువకులు, చిన్నారులు, పెద్దలు ఒకరిపై ఒకరు రంగులు జల్లు కొన్నారు. తారాపురం గ్రామంలో మహిళలు ఒకరిపై ఒకరు రంగులు జల్లుకొని కేరింతలు కొట్టారు. అలాగే ఆనందం వ్యక్తం చేసి హెూలీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు.

పెదమేడపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

-435మందికి వైద్య పరీక్షలు -82మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక

విశాలాంధ్ర-మెంటాడ: అనిల్ నిరుకొండ హాస్పిటల్ ఆధ్వర్యంలో పెదమేడపల్లి వైస్ సర్పంచ్ పొరుపురెడ్డి అప్పలనాయుడు అధ్యక్షతన బుధవారం పెదమేడపల్లి సచివాలయ ప్రాంగణంలో మె గా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి రోగులు వచ్చి తమభాధలను సంబంధిత వైద్యులవద్ద చెప్పుకున్నారు.ఈ శిబిరం లో 435మంది ఓపి కాగా,82మంది శస్త్ర చికిత్సలు ఎంపికైయినట్లు డాక్టర్ రాకేష్ చౌదరి తెలిపారు.ఈ శిబిరం లో చిన్నపిల్లల వైద్యం,దంత వైద్యం,గుండె సంబందిత వైద్యం,కంటి సంబంధిత వైద్యం,ఎముకలు,స్త్రీల సంబంధిత వైద్యంనకు వైద్యాధికారులు తనిఖీలు నిర్వహించారు.ఆయా సంబంధిత రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రాకేష్ చౌదరి (జనరల్ పిజిషియన్), డాక్టర్ సాయి సింహ (ఎముకులవైద్యులు), డాక్టర్ సింధూజ (స్త్రీల వైద్య నిపుణులు), డాక్టర్ శృతి ఆనంద్(చిన్నపిల్లల వైద్యులు) డాక్టర్ రోజా(కంటి వైద్య నిపుణులు), డాక్టర్ అలేఖ్య సుమీత (దంత వైద్య నిపుణులు), పిఆర్ ఓ త్రినాథ్ తోపాటు వైద్య సిబ్బంది మరియు వాలంటీర్ దిబ్బ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు విజ్ఞతతో ఓటు వేయాలి



విశాలాంధ్ర-నెల్లిమర్ల: పట్టభద్రు లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని వైసిపి నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షులు చిక్కాల సాంబశివ రావు కోరారు. బుధవారం నెల్లిమర్ల థామస్‌పేట ఫుట్‌బాల్ మైదానంలో పట్టభద్రుల సమావేశం లో ఆయన మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వైసిపి బలపర్చిన సీతంరాజు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారుకొండ కృష్ణ, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కౌలుసు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోబరీతో సహా 10కేసుల్లో నిందితుడి అరెస్టు

సీఐ వెంకటరావు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: పట్టణంలో రోబరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు 1వ పట్టణ సిఐ బి. వెంకట్రావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ పేస్ కు సంబంధించిన వివరాలను సిఐ వెల్లడించారు. విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన నిందితుడు కర్రి శివరామ కృష్ణ ఓ.ఎల్. ఎక్స్ లో వచ్చిన ప్రకటనలను చూసి, వాటిని కొనుగోలు చేసేందుక వారి వద్దకు వెళ్ళి, వారికి మాయమాటలు చెప్పి, ఆయా వస్తువులను బలవంతంగా వారి వద్ద నుండి ఎత్తుకుపోయేవాడు. నిందితుడు ఈ తరహాలో హైదరాబాద్ సిటీ కమీషనరేట్ పరిధిలో 18 నేరాలకు పాల్పడ్డాడు. అదే విధంగా విజయనగరం జిల్లా గుర్ల మండలం గరికివలసకు చెందిన ఫిర్యాది కోరాడ సత్యం అనే వ్యక్తి తన వద్దగల లాప్టాప్ ను అమ్మేందుకు ఓ.ఎల్.ఎక్స్.లో ప్రకటన ఇవ్వగా, వాటిని కొనుగోలు చేసేందుకు ఈనెల 4న నిందితుడు ఎపి 31 బిక్యూ 3753 మోటారు సైకిలుపై విజయనగరం ఆర్ అండ్ బి ప్రాంతంకు చేరుకొని,ఫిర్యాదిని కలవాల్సిందిగా కోరాడు. ఫిర్యాది తన లాప్టాప్ ను అమ్మేందుకు లాప్టాప్ తీసుకొని విజయనగరం పట్టణం ఆర్ అండ్ బి ప్రాంతంకు చేరగా, నిందితుడు లాప్ టాప్ ను పరిశీలించి, ఫిర్యాదిని మభ్యపెట్టి, తీసుకొని వెళ్ళిపోయేందుకు ప్రయత్నించగా, ఫిర్యాది అడ్డుకొనేందుకు ప్రయత్నించాడు. నిందితుడు కర్రి శివరామకృష్ణ బాధితుడు కోరాడ సత్యంపై దౌర్జన్యం చేసి, కత్తితో బెదిరించి, చాతీపై గుద్ది, లాప్ టాప్ను బలవంతంగా తీసుకొని పరారయ్యాడు. ఈ సంఘటనపై బాధితుడు 1వ పట్టణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. సిఐ వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్ఐ వి. అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబులు ఎం. అచ్చిరాజు, కానిస్టేబుళ్ళు పి. శివశంకర్, టి. శ్రీనివాసరావు, ఎస్. అజయ్ కుమార్లు దర్యాప్తు బృందం నిందితుడిని అదుపులోకి తీసుకొని, విచారణ చేసి, నిందితుడు ఇదే తరహాలో విశాఖ సిటీలో 4, పార్వతీపురం పట్టణంలో ఒకటి, విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో 5 నేరాలకు పాల్పడినట్లుగా గుర్తించారు. నిందితుడి వద్ద ఆయా కేసుల్లో 2 లాప్ టాప్లు, రెండు మొబైల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వి. అశోక్ కుమార్, భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అన్నిమండల కేంద్రాల్లో మహిళా దినోత్సవ ర్యాలీలు సభలు జరపాలని కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-వంగర : బుధ, గురువారాలలో వంగర మండలకేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్స ర్యాలీ,సమావేశం జరపనున్నట్లు ఎం.పిడివో వి.శ్రీనివాసరావు తెలియ జేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లాలో గల అందరు ఎంపిడివో లకు ఆదేశాలు జారీచేశారు.కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం నాడు ఉదయం 8 గంటల కు మండల కేంద్రం వంగరలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ,అనంతరం ఈ సంధర్భంగా సమావేశం నిర్వహించనున్నా మన్నారు.దీనికి మండలం లో గల అందరూ మహిళా,తదితర మండల అన్ని శాఖల ఉద్యోగులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. వంగర బస్ స్టాండ్ నుండి జరిపే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ర్యాలీ చేపట్ట నున్నట్లు చెప్పారు. ముఖ్యంగా వెలుగు ఏ పి ఎం అందరు వివోలతో పాటు,200 మంది మహిళా గ్రూపు సభ్యులతో హాజరు కావాలని కోరారు.అంతేకాకుండా ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి వో,మహిళా వేతన దారులు, తదితర సిబ్బంది,ప్రాథమికారోగ్య కేంద్రం నకు సంబందించి మెడికల్ ఆఫీసర్లు, మండలం గల ఏఎస్.ఎంలు,ఆశయాలు అందరు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా అంగన్ వాడీ పివో, సూపర్ వైజర్లు,అంగన్వాడీ, ఆయాలు విధిగా హాజరవ్వాలని కోరారు. మండల విద్యాశాఖాధి కారి, కేజీబివి,జిల్లాపరిషత్ స్కూల్లో సిబ్బంది,విద్యార్థులు ను,తోడ్కొని రావాలని ఎంపిడివో శ్రీనివాసరావు కోరినట్లు తెలియ జేశారు.

చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు

విశాలాంధ్ర- గం ట్యాడ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీడీపీ తరపున పోటీ చేస్తున్న వ్యాపాడ చిరంజీవి కు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గంట్యాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు కోరారు మండలంలోని జగ్గాపురం సిరిపురం మురపాక పెదవేమలి నరవ గ్రామాలలో పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని అడిగారు. ఈ కార్యక్రమంలో రంది చిన్న రామ నాయుడు ఆళ్ల వెంకటరావు సిరిపురపు లక్షణపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షురాలిగా ఆశాజన



విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షురాలిగా తను నియమించడంపై వైసీపి నాయకురాలు ఆశా జన హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు వైసీపి జాతీయదక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక ఎస్ఎంబి చర్చిలో మీడియా సమావేశం నిర్వహించారు . తనమీద నమ్మకం ఉంచి ,పార్టీలో సముచిత ప్రాదాన్యత కల్పించిన సీఎం జగన్ కి తన కుటుంబం ఎల్లపుడూ రుణపడి ఉంటుందన్నారు . అనే సంక్షేమ పథకాలతో ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు . ఇప్పటికే రాష్ట్రాన్ని ప్రగతిపదంలో నడిపించిన ఆయనను వచ్చే ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రిని చేసేందుకు తమ సాయశక్తులా ప్రయత్నిస్తామని తెలిపారు . అదేవిధంగా తమకు వెన్నుదన్నుగా నిలుస్తున్న మంత్రి బొత్స,డిప్యూటీ స్పీకర్ కొలగట్ల,జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ముఖ్యమంత్రి ముందు చూపుతో రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు రాక

ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యంలో సమ్మిట్ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ముఖ్యమంత్రి ముందు చూపుతో రాష్ట్రంలో భారీగా పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని, దీంతో యువతకు 6 లక్షల ఉద్యోగాలు లభించనున్నట్లు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఎస్.కోట పట్టణంలోని సుబ్బారామిరెడ్డి కల్యాణ మంటపంలో బుధవారం 'సీఎం జగనన్న సారధ్యంలో విశాఖలోని గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని' నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు స్వయంగా తినిపించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సీఎం దార్శనికతకు నిదర్శనమని, రాష్ట్రాభివృద్ధి అవకాశాలేంటో ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. సమ్మిట్లో మొత్తం 352 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, 20 రంగాల్లో దాదాపు ఆరు లక్షల ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్లో దేశ, విదేశాల నుంచి వచ్చిన వ్యాపార దిగ్గజాలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఉన్న ఉత్పత్తి సామర్థ్యాలు, పెట్టుబడి అవకాశాలను ఒకేచోట విస్తరించే అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రంలో ఉన్న వ్యాపార అనుకూల వాతావరణం, అద్భుతమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని గుర్తించిన పెట్టుబడిదారులంతా రావడంతో సమ్మిట్ విజయవంతమైందన్నారు. సుస్థిర ఆర్థికాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కార్యకలాపాలు, అభివృద్ధికి దేశంలోనే ముఖ్య కేంద్రంగా మారే దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నెక్కల నాయుడు బాబు, మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవి కుమార్, ఒబ్బిన నాయుడు, మోపాడ కుమార్, వేపాడ ఎంపీపీ దోగ్గ సత్యవంతుడు, స్టేట్ డైరెక్టర్స్ వాకాడ రాంబాబు, షేక్ మదీనా, పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జ్ మెరపల సత్యనారాయణ, కొత్తవలస జిసిఎస్ ఇంచార్జ్ బొంతుల వెంకటరావు, వైస్ ఎంపీపీలు పినిశెట్టి వెంకటరమణ, అడపా ఈశ్వరరావు, నెడ్ క్యాప్ డైరెక్టర్ సీహెచ్.పద్మావతి, షేక్ రెహమాన్, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పోలమరశెట్టి రామకృష్ణ, పోతనాపల్లి వెంకటరావు, గనిశెట్టిపాలెం జామి ఈశ్వరరావు, ఎస్.కోట వార్డ్ మెంబర్లు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా నాయకులను ఎమ్మెల్యే కడుబండి, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.

వాజీ ఛానల్ ఎం.డిని కలిసిన చిరంజీవి రావు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు బుధవారం వాజీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రచారం గురించి, ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఇరువురు చర్చించారు ఇప్పటివరకు ప్రచారం ఏ విధంగా జరిగింది ,ఎన్నికలకు ఎక్కువ సమయం లేనందున ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై చిరంజీవి రావు సలహాలను తీసుకున్నారు

కబ్జాకు గురౌతున్న ఆర్ఎంబి స్థలాలు

-పట్టని అధికారులు - చర్యలకై రైతుల డిమాండ్

విశాలాంధ్ర-తెర్లాం: బాడంగి:బాడంగి మండలం లో రామచంద్రాపురం సమీపం లో జాతీయ రహదారి ని ఆనుకుని ఉన్న భూములను రియలస్టేట్ దారులు అర్ ఎం బి స్థలాలను సైతం వాళ్ళ స్వాధీనం లోనికి గ్రావెల్ వేసి స్వాధీనం చేసుకుంటున్నారు. పక్కనే జాతీయ రహదారి ను ఆనుకుని ఉన్న కానాలను సైతం జే సి పి ల తో త్రవ్వేసి క్రింద నుంచి పైపులు పెట్టి అర్ ఎం బి స్థలాలను ఆక్రమించుకుంటున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు అని పలువురు అంటున్నారు. రాబోయే రోజులలో ఇటు పక్కన నీరు వెళ్ళాలన్న రైతులు చాలా ఇబ్బందులు పడతామని చెప్తున్నారు.అలాగే రోడ్డు ప్రక్కన ఉన్న భూములను కొనుగోలు చేసి కప్పేసి చుట్టూ పోల్స్ వేసి కంచే వేసి గోడలు కట్టేస్తే వెనకకు ఉన్న రైతన్న పరిస్థితి ఎలా అని ఒకరకు ఒకరు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి రానున్న కాలం లో ఎదురు అవుతాయని రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. ఇంతకు ముందు గ్రామాల్లో రైతు సర్లీ వలన వకరు భూముల నుంచి ఇంకొకరు పోయే

వారమని రానున్న రోజులు అలా కాకుండా కొనుగోలు చేసిన ప్రతి భూములకు కంచే కడుతున్నారని, ఇలా ఎక్కడ పడితే అక్కడ కంచెలు కట్టి ప్రహరీలు తిప్పేస్తే రైతు వెళ్లేందుకు త్రోవలు లేక ఒకరుకు ఒకరు విమర్శించుకునే రోజులు వస్తాయని తెలిసినప్పటికీ ఇటు రెవెన్యూ అధికారులు కానీ అటు రైతులు కానీ జేసిపిలతో మట్టి తెచ్చి కప్పిన వాళ్ళ పై చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదనకు గురవుతున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉత్తరాంధ్రలో 250కు పైగా ప్రజాసంఘాల మద్దతుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పీడీఎఫ్ తరుపున పోటీచేస్తున్న డాక్టర్ కోరెడ్ల రమాప్రభకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోవివిధకార్యక్రమాల్లో పాల్గొన్న రచయితలుగంటేడ గౌరునాయుడు, మల్లిపురం జగదీష్, సిరికి స్వామినాయుడు,పక్కిరవీంద్ర, సీవం నాయుడు, వాసుదేవరావు, రోహిణీ కుమార్, చుక్క పారినాయుడు తదితరులను కోరారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పీడీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని వారందరికీ విజ్ఞప్తి చేసారు. త్యాగాలతో కట్టుకున్న విశాఖఉక్కురక్షణ కోసం పోరాడే వ్యక్తి రమాప్రభని తెలిపారు. అలాగే మహిళా ఉపాధ్యాయులందరు మహిళా అభ్యర్థి రమాప్రభను గెలిపించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నేత గొర్లి వెంకటరమణ, బంకురు సూరిబాబు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి.రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ డి సి

విశాలాంధ్ర-జామి: త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలీస్ కేంద్రాల పరిశీలనలో భాగంగా బుధవారం జామిలోని పోలింగ్ కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్ దొర తనిఖీ చేశారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను స్థానిక తహసీల్దారు జి. హేమంత్ కుమార్ ఎస్డిసికి పరిశీలన నిమిత్తం చూపించడం జరిగింది. పోలింగ్ కు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాలలో రికార్డింగ్ చేసే బాధ్యతను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్కు అప్పగించారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఓటర్ల క్యూ లైన్లు, వారికి కల్పించే సౌకర్యాలు తదితర విషయాలపై ఎస్డిసి రెవెన్యూ అధికారులతో చర్చించారు. జామిలోని పోలింగ్ కేంద్రం ఏర్పాటు పట్ల అయినా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సునీత, ఆర్ ఐ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సరఫరాదారుడు అరెస్టు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: గతంలో గంజాయి కేసులో అరెస్ట్ అయిన వైయస్సార్ నగర్ కు చెందిన చలుమూరి మోహన సాయి మారుతీ, మల్లెబోయిన మురళీకృష్ణ లకు గంజాయి సరఫరా చేసి పరారీలో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం చెరుకుబిడ్డ గ్రామానికి చెందిన నిందితుడు బి.సాయి దేముడుబాబు అదుపులోకి తీసుకున్నట్లు టూ టౌన్ సిఐ సిహెచ్.లక్ష్మణరావు బుధవారం తెలిపారు. వైయస్సార్ నగర్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడను పట్టుకుని విచారించగా గంజాయిని ఒరిస్సా సరిహద్దు రాష్ట్రం నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి విజయనగరం పరిసరప్రాంతాలలో ఎక్కువ ధరకు గంజాయిని సరఫరా చేసి అమ్ముతున్నట్లు నిందితుడు తెలిపాడు. అదేవిధంగా గత ఏడాది నవంబర్-5న వైయస్సార్ నగర్ కు చెందిన చలుమూరి మోహన సాయి మారుతీ, మల్లెబోయిన మురళీకృష్ణ లకు ఫోన్ పే ద్వారా 9000 రూపాయలు తీసుకొని 1 1/2 కిలో ల గంజాయిని గంట్యాడ వద్దకు వచ్చి అప్పగించినట్లు తన నేరాన్ని అంగీకరించాడు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని న్యాయస్థానం అదే శర్మ రిమైండర్ తరలించినట్లు సీఐ తెలిపారు.

56

...

విశాలాంధ్ర - బెలగాం : అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీసుస్టేషన్ నందుహెడ్ కానిస్టేబుల్, వృద్ధమిత్ర కో-ఆర్డినేటర్ గా పనిచేస్తున్న కె. కృష్ణమూర్తి (1273) పార్వతీపురం మండలంలోని గిరిజన గ్రామమైన కొత్తఊరు గ్రామంలో పేద గిరిజన మహిళలకు, వృద్ధులకు 30 మందికి చీరలు, స్టీల్ గ్లాసులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మా గురించి పార్వతీపురం నుండి ఇంత దూరం వచ్చి చీరలు గ్లాసులు పంపిణీ చేసినందుకు

ప్రతీఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం : ఈ నెల 13న జరగనున్న ఎంఎల్సి ఎన్నికల్లో, పట్టభద్ర ఓటర్లంతా తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, జిల్లాలో శతశాతం ఓటింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఎ.సూర్య కుమారి కోరారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఓటర్లకు పలు సూచనలు చేశారు. బిఎల్ఓల ద్వారా ఓటర్లకు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం దాదాపు పూర్తి అయ్యిందని చెప్పారు. వీరు ఓటరు స్లిప్పుతో పాటుగా ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బాలట్ పేపర్ విధానంలో ఎన్నిక జరగనున్నదని తెలిపారు. ఎం.ఎల్.సి ఎన్నికల్లో ఓటింగ్ విధానం సార్వత్రిక ఎన్నికలకు భిన్నంగా ఉంటుందని, బ్యాలెట్ పేపర్లో అభ్యర్థుల పేరుకు ఎదురుగా ఉన్న బాక్సులో, ప్రాధాన్యత నంబర్లను వేయాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాలెట్ పేపర్ పై ఎటువంటి గుర్తులూ ఉండవని, అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. అభ్యర్థుల పేరుకు ఎదురుగా అంకెల తోనే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మొత్తం 37 మంది అభ్యర్థులకు, ప్రాధాన్యతా క్రమంలో అభ్యర్థులందరికీ ఓటు వేయవచ్చునని సూచించారు. అయితే ఒకరికి ఒక ప్రాధాన్యతా సంఖ్యను మాత్రమే వేయాలన్నారు. నచ్చిన ఎవరో ఒక అభ్యర్థికి తప్పనిసరిగా 1వ నెంబరు వేయాల్సి ఉంటుందని, 1వ ప్రాధాన్యత ఇచ్చిన ఓటు మాత్రమే చెల్లుబాటు అవుతుందన్నారు. ఎవరికైనా 1వ ప్రాధా న్యతా ఓటు వేసిన తరువాత ఇష్టం లేకపోతే, మిగిలిన అభ్యర్థులకు వేటువేయకుండా వదిలేయవచ్చునని సూచించారు. బ్యాలెట్ పేపర్ను ముందుగా నిలువుగా మడత పెట్టి, ఆ తరువాత అడ్డంగా మడిచి బ్యాలెట్ బాక్సులో వేయాల్సి ఉంటుందన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు క్యూలైన్లవద్ద నమూనా బ్యాలెట్ పేపర్లను ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఓటర్లు పోలింగ్ బూత్లోకి వెళ్లేముందే, తమ ఓటును ఎవరికి వేయాలో నిర్ణయించుకోవాలని, దీనివల్ల ఓటింగ్ ప్రక్రియ త్వరగా జరుగు తుందని సూచించారు. ఉదయం 8 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిరంతరాయంగా, ఓటింగ్ జరుగుతుందని, వీలైనంత వరకు ఓటర్లు ఉద యమే వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు వేయక ముందుగానీ, వేసిన తరువాత గానీ, ఏ అభ్యర్థికి ఓటు వేస్తున్నదీ లేదా ఓటు వేసిన విషయాన్ని బయటకు వెల్లడించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

సీఎం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ ను గెలిపించాలి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పాలనను చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కోరారు.ఈనెల 13వ తేదీన జరుగునున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతం రాజు సుధాకర్ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని పట్టభద్రులకు ఆయన అభ్యర్థించారు. ఈ మేరకు బుధవారం నగరంలోని 7వ డివిజన్ దాసన్నపేట కొత్త వీధి ప్రాంతంలో పట్టభద్రులను కలిసి సీతం రాజు సుధాకర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీతం రాజు సుధాకర్ ని గెలిపించాల్సిన ఆవశ్యకత, వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పొంతపల్లి మాలతి, జోనల్ ఇంచార్జ్ బోడ సింగి ఈశ్వరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో సీతంరాజు సుధాకర్ ను గెలిపించడం ఎంతో అవసరం అని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి వైసీపీ చేస్తున్న కృషి గమనించాలన్నారు. పారిశ్రామికపరంగా రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు ఆకర్షితులుగా ఉన్నారని, ఈ సందర్భంలో పట్టభద్రులు కూడా మద్దతుగా నిలిచి సీతం రాజు సుధాకర్ ను గెలిపించాలని కోరారు. నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి వారదిగా నిలిచారని అన్నారు. పార్కుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, ఇంటింటికి కులాయి కనెక్షన్లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. దాసన్నపేట ప్రాంతంలో గతంలో నీటి ఎద్దడి విపరీతంగా ఉండేదన్నారు. ఐదు రోజులకోసారి నీటి పంపిణీ జరగడం కూడా కష్టతరంగా ఉండేదన్నారు. అటువంటి పరిస్థితుల్లో కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక చొరవ చూపి రోజు విడిచి రోజు నీటి పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టడం తమ ప్రాంతవాసుల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జి బొద్దాన అప్పారావు, వైసీపీ నాయకులు పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-జామి : ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. బుధవారం మండలంలోని జాగరం గ్రామంలో ఆయన పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జగన్ పరిపాలన కారణంగా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. జగన్ బలపరిచిన సుధాకర్ని గెలిపించి మన మద్దతును వైసీపీకి ఇవ్వాలని ఆయన కోరారు. సుధాకర్ పేరు ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారంలో మండల పార్టీ కన్వీనర్ గొర్లె రవికుమార్, స్థానిక ఎంపీటీసీ నరసింహనాయుడు, సర్పంచ్ వసి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సీతంరాజు ను గెలిపిద్దాం

డెంకాడ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంస్కరణలు ప్రజా రంజక పాలనే ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎన్నికల్లో సీతం రాజు సుధాకర్ విజయ సోపానంగా నిలవాలని పిపిసిఎస్ చైర్మన్ రోగ లి కనక సింహాచలం అన్నారు బుధవారండెంకాడ గ్రామంలో పట్టభద్రుల ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు వైసీపీ బలపరిచిన సీతం రాజు సుధాకర్ కు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటును ఆయనకు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పతివాడ గౌరీ వైస్ సర్పంచ్ పాండ్రంకి ఆదినారాయణ శ్రీనివాసరావు వార్డు మెంబర్లు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

మహిళలు ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూలంగా మార్చుకోవాలి

డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన, విక్రమ్

విశాలాంధ్ర-విజయనగరం: అనుకున్న లక్ష్యాలను సాధించడానికి పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కోట వద్ద గల విజయ బ్లడ్ బ్యాంక్ లో వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ..మహిళలు ఈక్విటీ, ఈక్వాలిటీ ల అర్థాన్ని తెలుసు కోవాలన్నారు. మానసిక, శారీరక సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, సంబంధిత నిపుణులకు, ఇతరులకు తెలియజేసి పరిష్కారం చేసుకోవాలన్నారు. అమ్మాయి అయినా అబ్బాయి అయినా ఎవరైనా ఒక్కటే అన్న భావన మహిళల్లో పెరగాలని అన్నారు. తాను అన్ని విధాల రాణించడంలో తన భర్త అవానాపు విక్రమ్ ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. మహిళా దేవత మూర్తుల చిత్రాల లో ఎక్కువ చేతులు ఉండడం, ఎక్కువ పనులు చేయగల సామర్థ్యం మహిళకు ఉందని సూచిస్తుంది అన్నారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇల్తామస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, డాక్టర్ అవనాపు భావన, వివిధ రంగాల్లో ప్రతిభ చూపి సేవలందించిన 20 మంది మహిళలను సన్మానించారు.

హిందీ బిఈడి కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

బెలగాం : స్థానిక బెలగాంలో గల హిందీ బిఈడి కళాశాలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్ మాట్లాడుతూ ఏ దేశం బాగుండాలన్నా ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ముఖ్యంగా మెరుగైన విద్యా, వైద్యం సక్రమంగా అమలులో ఉండాలని ప్రతి ఒక్కరికి చదువు అందాలి అంటే రాజకీయ నాయకులను సరైన వాళ్లను ఎన్నుకోవాలని అప్పుడు మాత్రమే మహిళలు అభివృద్ధి కాగలరని అన్నారు. సభాధ్యక్షులు జ్యోతి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్తేచాలు ఇంటికి జాగ్రత్తగా వస్తారో రారో అన్న భయం తల్లితండ్రుల్లో రోజురోజుకు పెరుగుతుందని, సమాజంలో కామాంధులు పెరిగిపోతున్నారని, అత్యాచారాలు పెరుగుతున్నాయని, స్త్రీలకు ఎక్కడా కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని, 75 ఏళ్ల స్వతంత్రంలో కూడా మనకి ఈ పరిస్థితి రావడం చాలా దారుణమని, ఈ వ్యవస్థ పోవాలంటే సరైన నాయ కులను ఎన్నుకోవాల న్నారు. స్త్రీకి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పురుషాధిక్యత నశించాలని, అందరికీ సమానంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఎం.వెంకటరమణ, ఐద్వా ఆర్. శ్రీదేవి, పి. తులసి, శ్రామిక,మహిళా సంఘం, ఆర్. ఇందిరా, ఎస్ఎఫ్ఐ కె. రాజు, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ విజయనగరం జిల్లా శాఖ, ఆధ్వర్యంలో

విజయనగరంటౌన్ : ఏపీటీఎఫ్ విజయనగరం జిల్లా శాఖ, ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఏపీటీఎఫ్ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిలర్ బొత్స పద్మావతి అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యవతి,పద్మావతి,కాంచన ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు. అధ్యక్షులు బఖారి బాబు,ప్రధాన కార్యదర్శి పాలతేరు శ్రీనివాస్ హాజరయి మహిళలు మరింత ఉన్నత స్థానాలలో వుండాలని, విద్యాభివృద్ధి కి పాటుపడాలని కోరారు. సమావేశ అనంతరం మహిళా ఉపాధ్యాయులకు సత్కరించడం జరిగింది. కార్యక్రమం లో స్టేట్ కౌన్సిలర్ కర్రి రవి,సీనియర్ నాయకులు శ్రీనివాసన్, అంపోలు రాంబాబు, . వెంకునాయుడు, కృష్ణమూర్తి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఏ పి జి ఈ ఏ ఆధ్వర్యంలో ...



విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక యూత్ హాస్టల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్పెషల్ కలెక్టర్ విపత్తుల నిర్వహణ అధికారి బి పద్మావతి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే అన్ని రంగాలలో పోటీపడి ముందుకు వెళ్లడమే గాని మరో విధంగా భావించడం కాదన్నారు. పురాణాల్లో మహిళా ఔన్నత్యాన్ని ఎట్లా సమాజంలో నడుచుకోవాలో తెలియజేసిందని, మహిళలను గౌరవించని సమాజం ముందుకు వెళ్లలేదని అదే సమయంలో సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర కీలకమన్నారు. అనంతరం ఉద్యోగ సంఘ అధ్యక్ష కార్యదర్శులు పి రామచంద్రరావు, కంది వెంకటరమణ మాట్లాడుతూ మహిళలే అన్ని రంగాల్లో పురుషులకు చేదోడుగా ఉంటున్నారని, నేడు ప్రపంచవ్యాప్తంగా పురుషులకు దీటుగా మహిళలు పోటీ పడుతున్నారు అన్నారు ఏ పి జి ఈ ఏ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా మహిళల శక్తిని అందరికీ తెలియపరుస్తున్నామన్నారు అనంతరం నిర్వహించిన వివిధ పోటీలలో విజేతకులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మహిళా విభాగం కార్యదర్శి రంభ జ్యోతి, కార్యవర్గ సభ్యులు పద్మజ ,కనకరత్నం, ఎస్ పద్మ, జిల్లా కోర్టు సూపర్నెంట్ కే వాణి ,రాష్ట్ర కార్యదర్శి యుగంధర్, జిల్లా కోశాధికారి వై శంకర్రావు, సంయుక్త కార్యదర్శి లంక సత్తిబాబు, పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు బాల భాస్కరరావు ,సిహెచ్ వెంకట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత లక్ష్యంగా పయనించాలి: జిల్లా జడ్జి

పార్వతీపురం: మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సహా యంగా మహిళ సాధికారతే లక్ష్యంగా పయనించాలని రెండ వ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదర రావు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా కార్యాలయ సమదాయం ఆవరణలో సమాజంలో మహిళల కీలక పాత్ర, వరకట్నం నిషేదం, మహిళల హక్కులు, లింగ వివక్షత, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతీమహిళ ఒకగృహిణి మాత్రమే అనేపదానికి తావులేకుండా సమాజంలో అందరూ సమానమే అని విధంగా ప్రతి రంగంలోనూ మహిళలు ప్రథమ స్థానంలో నిలవాలఅన్నారు.సమాజంలో సామాజిక ఆర్థిక మానసిక బలహీనత లను అధిగమిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని పోటీ తత్వం పెంచుకొవాలని అన్నారు. రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను అమలుపరిచే విధంగా అన్యాయం జరిగిన ప్రతి ప్రాంతంలో సంఘటితంగా ఎదుర్కొనాలని సూచించారు. మహిళకు చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. పట్టణాలు మారుమూల ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని పురుషులకు సమాన స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. మహిళల మాన, ప్రాణ తదితర భద్రత కోసం చట్టాలను మరింత కట్టుదిట్టంగా అమలు పరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మహిళలు మానసికంగా ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లోనూ ఉన్నటువంటి అన్ని అవకాశాలను పునికి పుచ్చుకొని దీటుగా ముందుండాలని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయిలో నిలిచి భావితరాలకు దిక్సూచిగా నిలవాలన్నారు.స్త్రీ,శిశు సంక్షేమ అధికారి కేతిరెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా పయనించాలని అన్నారు. లింగ వివక్షత రూపుమాపేందుకు అనేక చర్యలను చేపడుతుందన్నారు. మహిళల హక్కులు వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి. యజ్ఞనారాయణ, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, న్యాయవాదులు జోగారావు, వెంకటరావు, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలి

విశాలాంధ్ర-కురుపాం: ఆకాశంలో సగమైన ఆడది అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఎదగాలనిఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో బియ్యాల వలస పంచాయితీ దురిబిలి లో బుధవారం యూత్ ఎంపవర్ మెంట్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ ఆధ్వర్యంలో సర్పంచ్ పి .అజ్జరి అధ్యక్షులు జరిగినటువంటి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబాన్ని నెట్టుకు రావలసిన బాధ్యత కుటుంబాల్లో కలహాలు లేకుండా ఉండాలంటే మహిళలు ముఖ్య పాత్ర పోషించాలని ప్రభుత్వం మరియు ఇతర సంస్థలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహకారాన్ని సద్వినియోగం చేసుకుని అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోర్లి.సుజాత , కురుపాం మేజర్ పంచాయితీ సర్పంచ్ గార్ల సుజాత, మండలం వ్యవసాయ అధికారి పువ్వుల.నాగేశ్వర రావు, మాజీ సర్పంచ్ పత్తి, పంచాయితీ లోని మహిళా సంఘాలు సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా రెండోరోజు ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం

లిభక్తి జనరంజికంగా సాగిన మహిళల కోలాటం

లిఉత్కంఠ భరతంగా సాగిన గుర్రాల పరుగు పందెం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామ ప్రజల ఇలవేల్పు దేవతగా భాసిల్లుతున్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారి రెండవరోజు తీర్థ మహోత్సవం బుధవారం వైభవంగా సాగింది. అలాగే ఉదయం 5గంటల నుంచి పసుపు కుంకుమలతో దూప,దీప నైవేద్యాలతో భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కోళ్ల అప్పల బుచ్చి రాంప్రసాద్,మరియు మండలంలోని టిడిపి టిడిపి నాయకులు కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు.అనంతరం సాయంత్రం 4గంటల నుంచి ఏర్పాటు మహిళల కోలాటం భక్తి జనరంజకంగా సాగింది.5గంటల నుంచి జరిగిన గుర్రాల పరుగు పందెం ఉత్కంఠ భరితంగా సాగింది.సాయంత్రం 8గంటల నుంచి ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం ప్రజలను ఉర్రూతలూగించింది.ఈ తీర్థథ మహోత్సవంలో జాగరపు పెద్ద రాము నాయుడు,గొర్రెపోటు రాము,మాజీ ఉప సర్పంచ్ అర్జున,గ్రామ ఉపసర్పంచ్ గేదెల సత్య రావు,దాసరి గురయ్య మరి కొంతమంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఏ. లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విశాఖ : వి.ఎం.ఆర్.డి.ఏ బాలల ప్రాంగణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి. నీహారిక, ప్రముఖ వైద్య నిపుణులు శ్రీ కూటికుప్పల సూర్యా రావు, ప్రముఖ గజల్ గాయిని జ్యోతిర్మయి మల్ల, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభ రాణి, సీనియర్ న్యాయ వాధి బి ఎస్ లత , ప్రముఖ వైద్య నిపుణులు సుధ పద్మశ్రీ మాట్లాడుతూ సంపూర్ణ స్త్రీ సాధికారత సాధించాలని ఆకాంక్షించారు. వి.ఎం.ఆర్.డి.ఏ ముఖ్య గణాంక అధికారిని నిర్మలమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన వి.ఎం.ఆర్.డి.ఏ మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేసారు.

ఉపాధ్యాయులను తీవ్ర భయాందళనలకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలు విడనాడాలి

విశాలాంధ్ర-చోడవరం : ఉపాధ్యాయులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలు విడనాడాలి అని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తోంది. చోడవరం మెయిన్ పాఠశాలలో బుధవారం ఏ.పి.టి.ఎఫ్. జోన్ సమావేశమును సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర మాజీ కార్యదర్శి బి. వెంకటపతిరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులను తీవ్ర భయ భ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాలు విడనాడాలని, వారిని ప్రశాంతంగా వారి పని వారు చేసుకునే వాతావరణం కల్పించాలని, డిమాండ్ చేశారు.